## క్లుప్తంగా

### రాష్ట్రపతిని కలిసిన శివకుమార్



కల్వకుర్తి రూరల్: ఒకే దేశం ఒకే ఎన్నిక అనే భావనపై చర్చించడంతోపాటు యువత అభిప్రాయాలు తెలుసుకునే కార్యక్రమానికి కల్వకుర్తి పట్టణానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత గుడ్లనరం శివకుమార్‌కు అవకాశం దక్కింది. గురువారం సాయంత్రం సంవిధాన్ సపోర్ట్ గ్రూప్ తరపున రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లి రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిశారు.

### ముసురు వర్షాలకు కూలిన ఇల్లు

మన్ననూర్: స్థానిక అంబేడ్కర్ కాలనీలో నివాసం ఉంటున్న కేసుమోళ్ల అఖిల్‌కు సంబంధించిన పూరిఇల్లు నాలుగు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలకు కూలింది. బాధితుడు కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. బాధితుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని బాచారంలో కురిసిన వర్షానికి మొలకల బాలయ్య ఇల్లు పాక్షికంగా కూలిందని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఆయన పేర్కొన్నారు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణపాయం తప్పిందదన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

### రేషన్ కార్డుల పంపిణీ

పెద్దకొత్తపల్లి: మారేడుమానుదిన్నెలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను గురువారం మాజీ జెడ్పీటీసీ మేకల గౌరవమ్మ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్‌ఐ శివకుమార్, డీలర్ సుభద్ర, చంద్రయ్య, గిరి పాల్గొన్నారు.

### గైరాన్ తండాలో తీజ్ వేడుకలు



చారకొండ: మండలంలోని గైరాన్ తండాలో గురువారం తీజ్ నిర్వహించారు. గిరిజన యువతులు తొమ్మిది రోజుల పాటు బుట్టలో గింజలను పెట్టి మొలకలకు ప్రత్యేక పూజలు చేశారు. గిరిజన వేషధారణతో నృత్యాలు చేస్తూ మొలకల బుట్టను ఊరేగించారు. అనంతరం సమీప చెరువులో నిమజ్జనం చేశారు. ఎస్‌ఐ షంషోద్దీన్, మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్, మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, నాయకులు లక్ష్మణ్, సురేందర్ రెడ్డి, గిరిజనులు శివరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### టై, బెల్టులు వితరణ

దోమలపెంట: బ్రహ్మగిరి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బూట్లు, టై, బెల్టులను గురువారం సాదెరాజు వితరణ చేశారు. దాతను హెచ్‌ఎం శంకర్ అభినందించారు. ఉపాధ్యాయులు వీరశేఖర్, విజయ, అశోక్, పరమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

### వంతెన నిర్మించాలని నిరసన

కొల్లాపూర్ రూరల్: మండలంలోని నార్లాపూర్ సమీపంలో పెద్దవాగుకు సమీపంలో ఉన్న వంకపై బ్రిడ్జి నిర్మించాలని గిరిజన సంఘం నాయకులు నిరసన తెలిపారు.పెద్దవాగులో బ్రిడ్జి నిర్మించారని కాని వంకలో బ్రిడ్జి లేకపోవడంతో ప్రధాన రహదారిపై వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్, శంకరయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యమైన భోజనం అందించాలి

తెలకపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని ఆలేరు ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. హెచ్‌ఎం నరహరితో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రమేష్, వెంకటేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

### ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టు అక్రమం

తిమ్మాజిపేట: పోడు భూముల పట్టాలు ఇవ్వాలని పోరాటం చేస్తున్న రైతులకు మద్దతు తెలిపిన బీఆర్‌ఎస రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అరెస్టు చేయడం అక్రమం అని నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరో కో కన్వీనర్ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని మరికల్‌లో గురువారం స్వేరో యువకులతో కలిసి నిరసన తెలిపారు. సిరిపూర్ రైతులు తమకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని 400 కి.మీ. పాదయాత్ర చేసి హైదరాబాద్‌లో ఆందోళన చేస్తున్న వారికి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మద్దతు తెలిపితే అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. శ్రీను, మహేష్, శ్రీకాంత్, మహేష్, కురుమయ్య, యాదగిరి, యశ్వంత్ ఉన్నారు.



తెలకపల్లి మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న గౌరారం చెరువు



అలుగు పారుతున్న అల్లాపూర్ చెరువు



మార్చాల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు



తిమ్మాజిపేట మండలం నేరళ్లపల్లి-బుద్దసముద్రం రోడ్డును మూసేస్తున్న అధికారులు

# స్తంభించిన జనజీవనం



గట్టునెల్లికుదురు - రాయిపాకుల మధ్య కంపచెట్లను ఏర్పాటు చేస్తున్న అధికారులు



కొల్లాపూర్ మండలంలో అలుగు పారుతున్న చుక్కాయిపల్లి చెరువు



వంగూరు మండల పరిషత్ ప్రాంగణంలో..



కల్వకుర్తిలో సహాయక చర్యలు చేపడుతున్న అధికారులు



తాడూరు మండలంలో అలుగు పారుతున్న గుట్టలపల్లి చెరువు



చారకొండ మండలంలో



అమ్రాబాద్ మండలం జంగంరెడ్డిపల్లిలో సూచనలు ఇస్తున్న పోలీసు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల నుంచి విస్తారంగా వర్షం కురుస్తోంది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. చెరువులు కుంటలు నిండి అలుగు పారుతున్నాయి.పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లోకి నీరు చేరింది. జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రంలో చెరువు అలుగులో పడిపోయిన వ్యక్తిని స్థానికులు కాపాడారు. ద్విచక్ర వాహనం నీటిలోనే కొట్టుకుపోయింది. కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం సమీపంలో ఉన్న మాల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వంగూరులో దాదాపు 7 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అచ్చంపేటలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. వెల్దండ మండలం గాన్‌గట్టుతండా వంతెనను తహసీల్దార్ కార్తీక్‌కుమార్ పరిశీలించారు. తెలకపల్లి మండలం గట్టు నెల్లికుదురు - రాయిపాకుల గ్రామాల మధ్య వాగు ఉధృతంగా ప్రవహించడంతో కంప ఏర్పాటు చేశారు. తిమ్మాజిపేట నేరళ్లపల్లి–బుద్దసముద్రం రోడ్డును రెవెన్యూ, పోలీసు అధికారులు మూసివేశారు. తాడూరు మండలం గుట్టలపల్లి చెరువు, అలాపూర్ చెరువులు అలుగులు పారాయి. పెద్దకొత్తపల్లి మండలంలోని వెన్నచర్ల పెద్ద చెరువు అలుగును గురువారం తహసీల్దార్ శ్రీనివాసులు, డీటీ రమేష్‌నాయక్, ఎస్‌ఐ సతీష్‌లు పరిశీలించారు. ఉప్పునుంతల మండలం మొల్గర వద్ద దుందుబీ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. కల్వకుర్తి మండలం తిమ్మరాశి పల్లిలో పంటలు నీటి మునిగాయి. దుందుభీ నది వద్ద భారీకేడ్లు ఏర్పాట్లు చేశారు. కల్వకుర్తిలో147.7 మి.మీ వర్షాపాతం నమోదైంది. కోడేరు, చారకొండ, పెద్దకొత్తపల్లి, అమ్రాబాద్‌లో చెరువులు నిండి అలుగులు పారాయి.



ఉప్పునుంతల మొల్గర వద్ద దుందుబీ వాగును పరిశీలిస్తున్న డీఎస్పీ, ఇతర అధికారులు



తెలకపల్లిలో ప్రవహిస్తున్న చిలుకా సరస్సు



పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల చెరువును పరిశీలిస్తున్న అధికారులు



కల్వకుర్తి మండలం తిమ్మరాశిపల్లిలో నీటిమునిగిన వరి



కోడేరు రెడ్డికుంట అలుగు పారుతున్న చెరువు

## ఘనంగా గెల్వలాంబ మాత బోనాలు



వంగూరులో బోనం ఎత్తుకున్న సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ



కల్వకుర్తిలో బోనాలను అమ్మవారికి సమర్పిస్తున్న కళాశాల విద్యార్థినులు

వంగూరు: మండలంలో కొనసాగుతున్న గెల్వలాంబమాత ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు గురువారం రెడ్డి, పలు కులాలకు చెందిన వారు భాజా భజంత్రీలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అదేవిధంగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, కార్లు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశాయి. సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనూరాధ, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు అమ్మవారిని దర్శించుకున్నారు.

చారకొండ: మండలంలోని జూపల్లిలో గెల్వలాంబ మాత బోనాల పండుగను గ్రామస్తులు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో వీధుల్లో ఊరేగించారు. మహిళలు పునకాలు ఊగారు. గ్రామంలో కోటమైసమ్మ, బొడ్రాయి ప్రదక్షణలు చేసి గెల్వలాంబ మాత దేవాలయం చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు నారమ్మ, వెంకటయ్య,జంగయ్య, దశరథం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భక్తి భావంతో మెలగాలి**

కల్వకుర్తి రూరల్: ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ కోరారు. గురువారం సాయంత్రం పట్టణంలో నిర్వహించిన పోచమ్మ బోనాల పండగలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్లు శ్రీశైలం, ఎడ్మ సత్యం, నాయకులు మధు, వెంకటయ్య గౌడ్, భగత్‌సింగ్ తదితరులు ఉన్నారు.

**పండుగలు సంస్కృతిని ప్రతిబింబిస్తాయి**

కల్వకుర్తి టౌన్: ప్రతి పండుగ మన సంస్కృతులను ప్రతిబింబిస్తాయని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల డా.శ్రీపాద శార్వాణీ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో బోనాల పండుగ నిర్వహించారు. విద్యార్థినులు బోనాలు ఎత్తుకొని డప్పు మేళాలతో, సంగీత వాయిద్యాలతో ఊరేగింపుగా మైసమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

### డ్రగ్స్ నివారణపై ప్రతిజ్ఞ

మన్ననూర్: మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములవుతామని పీటీజీ పాఠశాల/కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. గురువారం పాఠశాల ప్రాంగణంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### వైద్య శిబిరం

ఉప్పునుంతల: అచ్చంపేటలో కొనసాగుతున్న మండలంలోని వెల్టూరు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఉప్పునుంతల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతి, సిబ్బంది జగదీష్, నవ్య, ఏఎన్‌ఎం జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

### డెంగీ కేసు నమోదు

బిజినేపల్లి: మండలంలోని గుడ్లనర్వలో డెంగీ కేసు నమోదు అయయ్యిందని పాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.ప్రియాంక గురువారం తెలిపారు. గ్రామం వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి, మురుగు నీటికి తొలిగించారు. సుబ్రమణ్యం, గోవిందు సుజాత, పల్లె విజయ, కృష్ణవేణి, కార్మికులు ఉన్నారు.

### ఆర్థికసాయం అందజేత

ఉప్పునుంతల: మండల కేంద్రంలో బుధవారం అనారోగ్యంతో బర్ల పెద్ద బాలస్వామి మృతిచెందాడు విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు కట్టా గోపాల్‌రెడ్డి, మోడమోని కృష్ణయ్యలు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఒక్కొక్కరు రూ.5 వేల చొప్పన మొత్తం రూ.10వేలు అందజేశారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



పూలమొక్కలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి టౌన్/కల్వకుర్తి రూరల్/వెల్దండ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో మన్సిపాలిటీ ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ రోడ్డు నుంచి గచ్చుబావి వరకు ఉన్న రోడ్డులో డివైడర్ మధ్య ఆయన మొక్కలు నాటారు. అనంతరం మున్సిపాలిటీలోని సుభాష్‌నగర్ కాలనీలో కాలనీ వాసులకు పూల, పండ్ల మొక్కలను ఎమ్మెల్యే వారికి అందించారు. హనుమాన్ నగర్ నిర్వహించిన బోనాల ఉత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వెల్దండ మండల కేంద్ర సమీపంలో తెగిన డి–82కాల్వ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహామూద్ షేక్, ఏఈ షబ్బీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగన్న, ఈఈ శ్రీకాంత్, డీఈలు దేవన్న, బుచ్చిబాబు, ఏఈలు మాల్య, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## రెవెన్యూ దరఖాస్తులు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్‌రెడ్డి

వెల్దండ: రెవెన్యూ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్‌రెడ్డి కోరారు. గురువారం ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ఎన్ని దరఖాస్తులు వచ్చాయని ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని 16 రెవెన్యూ గ్రామాలకు సంబంధించి 365 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు 100 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. భూ భారతిలో ప్రజలకు సేవలను అందించాలన్నారు. నూతనంగా ఓటరు దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలన్నారు. అదే విధంగా ఫారమ్ 6, 7, 8ల ద్వారా ఓటరు నమోదు, ఓటరు మార్పు తదితర అంశాలను పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్‌ఐ శంకర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

కందనూలు: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అనుబంధ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో జర్నలిస్టులకు ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు. నాగర్‌కర్నూల్ లో ఇళ్లస్థలాల సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పుట్టపాగ వెంకటస్వామి, రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, రాష్ట్ర భాషా సాంస్కృతిక కమిటీ సలహా మండలి సభ్యులు ముచ్చర్ల దినకర్, ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, సంఘం నాయకులు వెంకటేష్, కర్ణయ్య, శ్యామ్, ప్రభాకర్, సురేష్, కందికొండ మోహన్, బొడ్డుపల్లి మల్లేష్, వి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలి




నాగర్‌కర్నూల్‌లో తిరంగా ర్యాలీ

కందనూలు/అచ్చంపేట/తిమ్మాజిపేట: ప్రతిఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సంచాలక్ ఎమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు శివాలయం నుంచి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. అచ్చంపేటలో బీజేపీ నాయకులు ధర్మానాయక్, శ్రీనివాస్‌గౌడు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు హర్‌ఘర్ స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్, తిరంగా ర్యాలీ కన్వీనర్ పోల్దాస్‌రాము, రాజవర్ధన్‌రెడ్డి, చందు, రాము, ఎంపీడీఓ లక్ష్మీదేవి, ఏబీవీపీ నాయకులు శివ, బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి



నాగర్‌కర్నూల్ క్రైం: క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే తగిన చికిత్స అందిస్తే నయమవుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం సంచార క్షయ వ్యాధి సంరక్షణ కేంద్ర వాహనంతో పాటు సంచార హెచ్‌ఐవీ పరీక్ష టూ వీలర్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాదిని నిర్మూలించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ డా. రవికుమార్, ప్రోగ్రామ్ అధికారి డా.కృష్ణ మోహన్, ఏపీఓ మినహాజ్, భవిష్య భారత్ ప్రోగ్రాం మేనేజర్ సాజిత్, దిశ ప్రోగ్రాం మేనేజర్ రమేష్, సాయికుమార్, డీపీఓ రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

**క్షయ రహిత సమాజమే లక్ష్యం**

తెలకపల్లి: క్షయ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యమని డాక్టర్ సంధ్య అన్నారు. గురువారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా ప్రధాని మంత్రి ముక్తిదాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యం కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు ప్రారంభించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ విర్‌పాల్, శ్రీనివాసులు, ఎన్‌ఎంఏలు శ్రీదేవి, అలివెల, రవీందర్‌రావు, సందీప్‌రెడ్డి, కౌన్సిలర్స్ పద్మ, అమాన్ చందు తదితరులు పాల్గొన్నారు.